క్లుప్తంగా

వైద్య ఖర్చులకు ఏటీఏ వితరణ



ఆర్థిక సాయం అందిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

ఎటపాక: ఆదివాసీ ఉద్యమ నేత సోందె వీరయ్య వైద్య ఖర్చులకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వితరణ అందజేశారు.ఇటీవల వీరయ్య తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్సలు చేయించుకుంటున్నారు. ఆయనకు ఆర్థిక సాయమందించేందుకు ఏటీఏ ముందుకు వచ్చి రూ.50వేల నగదును సేకరించారు. ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరయ్యను కలిసిన వారిలో ఏటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రామకృష్ణ, రాజు, కిరణ్, ప్రవీణ్, ప్రసాద్, సుబ్బారావు, దుర్గారెడ్డి, నవీన్ ఉన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ఉమామహేష్

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణ ఎముకల ఆస్పత్రి(ఏలేశ్వరం) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేసినట్టు మేనేజర్ మల్లేశ్వరరావు చెప్పారు. రోగులకు డాక్టర్లు ఉమామహేశ్వరరావు, పి.డి.ఎం.ఎల్.నాయుడు, వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఐదుగురిని శస్త్ర చికిత్సల కోసం రిఫర్ చేసినట్టు తెలిపారు. ఫార్మసిస్ట్ శివాని, జయ, అసిస్టెంట్లు గణేశ్, గిరి పర్యవేక్షించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



చవిటిదిబ్బలు పీహెచ్‌సీలో గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యాధికారి దినేష్

వై.రామవరం: పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సీహెచ్‌సీలో 56 మంది గర్భిణులకు,చవిటిదిబ్బలు పీహెచ్‌సీలో శనివారం 50 మందికి వైద్య పరీక్షలు చేశారు. సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, చవిటిదిబ్బలులో వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో గర్భిణులకు రక్తపరీక్షలు, స్కానింగ్ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఆరోగ్యభద్రతపై అవగాహన కల్పించారు. వై.రామవరం సీహెచ్‌సీలో 9 మంది హైరిస్క్ గర్భిణులను, చవిటిదిబ్బలుతో 10 మంది హైరిస్క్ గర్భిణులను ఆస్పత్రుల్లో చేర్పించారు. వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణులందరికీ భోజన, వసతి, రవాణా సౌకర్యాలు కల్పించారు. వైద్యాధికారులు నరేంద్ర, చైతన్య, జీవన్, మధులత, గైనకాలజిస్టు వెంకటరత్నం, హెడ్ నర్స్ నరసమ్మ సిబ్బంది ఉన్నారు.

నేడు వినాయక విగ్రహ ప్రతిష్ట



పూజల కోసం పనులు చేయిస్తున్న సంఘ సభ్యులు

రోలుగుంట: ఈ నెల 18న వినాయక చవితి పురస్కరించుకుని నవరాత్రోత్సవాల కోసం స్థానిక జీవకారుణ్య సంఘం భవనం వద్ద జీవ కారుణ్య సంఘం, అనుబంధ సిద్ధి వినాయక సంఘ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇక్కడ భవనంలో వినాయకుడిని ఆదివారం ప్రతిష్ఠించేందుకు సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు శుక్ర, శని వారాలు సంఘ సభ్యులు తమరాన సతీష్, ఆడారి గణేష్ చోప్రా తదితరులు శ్రమదానంతో అవసరమైన పనులు చేశారు. నేడు జరగనున్న పూజా కార్యక్రమాలకు సంఘ సభ్యులందరూ విధిగా పాల్గొనాలని వారు కోరారు.

నేరానికి శిక్ష తప్పదు

నలభై ఏళ్ల రాజకీయాల్లో నేను ఉప్పు–నిప్పు... అంటూ ఇన్నాళ్లూ వ్యవస్థలను మ్యానేజ్ చేసి కేసుల నుంచి తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు కావడాన్ని జనం స్వాగతిస్తున్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీములో జరిగిన కుంభకోణానికి సంబంధించి అన్ని ఆధారాలతోనే సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసిందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. చట్టానికి ఎవరూ అతీతులు కారని న్యాయవ్యవస్థ రుజువు చేసింది.అవినీతి కేసులో చట్టం చేతికి చిక్కిన చంద్రబాబు అరెస్టును రాజకీయ కక్ష సాధింపు అని టీడీపీ కార్యకర్తలు హడావుడి చేస్తూ ఆందోళనలకు దిగడాన్ని జనం ఈసడించుకుంటున్నారు. చంద్రబాబు జమానాలో జరిగిన అవినీతిపై సమగ్రమైన విచారణ చేసి కఠినంగా శిక్షించాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి, పాడేరు

చట్టానికి ఎవరూ అతీతులు కారు



చట్టం అందరికీ సమానమే .సామాన్యుడికి ఒకలా చంద్రబాబునాయుడికి మరోలా ఉండదు. అవినీతి ఆరోపణలు రుజువైతే శిక్ష ఎవరికైనా ఒకేలా ఉంటుంది. చట్టం ఎవరికి చుట్టం కాదు.

– బేతి నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్,రేఖపల్లి

చట్టం ముందు అందరూ ఒక్కరే



స్కిల్ డెవలప్‌మెంట్‌లో అక్రమాలు బయటపడడంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేశారు. మరింత లోతుగా విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు చేపట్టాలి. చట్టం ముందు అందరూ సమానులేనని, ధనిక, పేద అని తేడ ఉండదన్నారు.

– సోమేల నాగులు, అనంతగిరి

చట్టం ఎవరికి చుట్టం కాదు



చట్టం ముందు ఎవరు చుట్టం కాదు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష పడక తప్పదు. చేసిన తప్పులు కప్పి పుచ్చుకోవడం కోసమే చంద్రబాబు తాలుకా వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారు. అవినీతిపరులకు చట్ట ప్రకారం శిక్ష తప్పదు.

– కిల్లో శ్రీనుబాబు, గిరిజనుడు,అరుకులోయా

అవినీతికి పాల్పడితే శిక్ష తప్పదు



చంద్రబాబు బండారం మొత్తం బయటపడింది. అతను చట్టానికి దొరకకుండా తప్పులు చేస్తారు. అయితే ఈ సారి తప్పులు దొరికాయి. స్కిల్ డవలప్‌మెంట్‌లో నిధులు పక్కదారి విషయంలో చంద్రబాబును అరెస్టు చేయడం చట్ట ప్రకారం సమంజసమే. అవినీతికి పాల్పడిన వారికి శిక్షణ తప్పదు.

– వంతల అరుణ్‌కుమార్, తీములబంధ, జీకే వీధి మండలం

అక్రమాలపై విచారణ జరగాలి



స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట జరిగిన అక్రమాలపై చంద్రబాబును అరెస్టు చేయడంలో ఎటువంటి తప్పలేదు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అనేక మంది జైలుకు వెళ్లారు. చంద్రబాబు అందుకు అతీతులు ఏమీ కాదు. నేరం రుజువైతే చట్టపరమైన శిక్షలను అనుభవిస్తారు.

– సన్యాసిరావు, బలపం, చింతపల్లి మండలం

చట్టప్రకారమే శిక్ష



స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట మోసం చేసిన చంద్రబాబును అరెస్టు చేయడం న్యాయబద్ధమే. అవినీతిపరులకు చట్టపరంగా శిక్ష పడుతుంది. ప్రభుత్వ నిధులు కాజేసిన వారికి శిక్షపడాలి. చట్టం ముందు అందరూ సమానమే.

– వంతాల అప్పారావు, పీవీటీజీ సంఘం నాయకులు, పెదబయలు

తప్పు చేస్తే శిక్ష తప్పదు



చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో అవినీతికి పాల్పడంపై అరెస్టు చేయటం న్యాయమే. చట్టం ఎవరికీ చుట్టం కాదు. ప్రజల సొమ్మును అవినీతికి పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. దీన్ని రాజకీయం చేయటం తగదు.తప్పు చేస్తే ఎంత వారికైనా శిక్ష పడాల్సిందే.

–కోరాబు ఈశ్వర్‌పడాల్, లువ్వాసింగి గ్రామం, జి.మాడుగుల మండలం

చట్టబద్ధంగా శిక్ష



అవినీతికి పాల్పడిన చంద్రబాబు అరెస్టు సబబే. మరింత లోతుగా విచారిస్తే మరిన్ని స్కాంలు బయట పడతాయి. స్కిల్ డెవలప్‌మెంట్‌పేరుతో కోట్లాది రూపాయలు పక్కదారి మళ్లించడం దారుణం. అవినీతిపై లోతుగా విచారణ చేసి చట్ట ప్రకారంగా కఠినంగా శిక్షించాలి. సొమ్మును రికవరీ చేయాలి.

– బచ్చలి కన్నయమ్మ, రాచపాలెంగ్రామం,

పక్కా ఆధారాలతోనే అరెస్టు

భారత రాజ్యాంగ చట్టం ప్రకారం తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష పడక తప్పదు. చంద్రబాబునాయుడు అవినీతి కేసులో పక్క ఆధారాలు ఉందనే అరెస్టు చేశారు. అవినీతికి పాల్పడిన చంద్రబాబుని చట్ట ప్రకారం అరెస్టు చేయడం సమంజసమే. రాజకీయ కోణంలో చూసి, ప్రభుత్వాన్ని నిందించడం సరికాదు. చట్టాన్ని అందరూ గౌరవించాలి.

– పి.రంజిత్‌కుమార్, తడిగిరి సర్పంచ్, రాష్ట్ర దండకారణ్య విమోచన సమితి ప్రెసిడెంట్

కఠినంగా శిక్షించాలి

స్కిల్ డెవలప్‌మెంట్‌పేరుతో కోట్లాది రూపాయలు స్వాహా చేసిన చంద్రబాబు అరెస్టు సమంజసమే. అవినీతిపరుడిని అరెస్టు చేయడంతో చట్టం అందరికీ సమానమని రుజువైంది. చట్టానికి ఎవరూ అతీతులు కారు. చంద్రబాబు చేసిన మరిన్ని అవినీతి, అక్రమాలపై పూరిస్థాయిలో విచారణ జరపాలి. ఆయనను కఠినంగా శిక్షించాలి.

– తెదబారికి సురేష్‌కుమార్, హుకుంపేట

చట్టబద్ధంగానే చంద్రబాబు అరెస్టు



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ చిన్నారావు, నాయకులు

అరకులోయ రూరల్: చట్టాలకు ఎవరు చుట్టం కాదని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవినీతి రుజువైందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు స్వాహా చేసినట్టు రుజువడంతో ఆయనను అరెస్టు చేయడం హర్షణీయమన్నారు. చట్టబద్ధంగానే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదన్నారు. చంద్రబాబు అవినీతిపై లోతుగా విచారించి చట్టా రీత్యంగా కఠినంగా శిక్షించాలన్నారు. చంద్రబాబు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. నాయకులు కాసులమ్మ, భాస్కర్‌రావు, ప్రకాశరావు, విజయ్‌కుమార్, రాంప్రసాద్, గురునాయుడు, పరుశురాం, అశోక్‌కుమార్, ప్రసాద్, సుంక్ర తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కొయ్యూరు: చింతపల్లి–నర్సీపట్నం రహదారిలో సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీలు చేశారు. రికార్డులు లేని వారిని హెచ్చరించారు.అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

అవినీతిపరుడు చంద్రబాబును శిక్షించాలి



ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత



బాక ఈశ్వరి, ఎంపీపీ, డుంబ్రిగుడ



శెట్టి నీలవేణి ఎంపీపీ, అనంతగిరి



వెంకటలక్ష్మి ఎస్టీ సెల్ అధ్యక్షురాలు



అమల, ఎంపీపీ, చింతూరు



బేబీ రత్నం జెడ్పీటీసీ, గంగవరం



కె.ఆనందరావు, ఎంపీపీ, వై.రామవరం

సాక్షి, పాడేరు: నలభై ఏళ్ల రాజకీయాల్లో అన్ని వ్యవస్థలను మ్యానేజ్ చేసి కేసుల నుంచి తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు కావడం సమంజసమేనని జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు కాజేసిన చంద్రబాబును సీఐడీ అరెస్టు చేయడాన్ని హర్షించారు. అవినీతి చక్రవర్తిగా పేరుగాంచిన చంద్రబాబుకు ఇన్నాళ్లకు శిక్ష పడిందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని న్యాయవ్యవస్థ రుజువు చేసిందన్నారు.

డుంబ్రిగుడ: అవినీతికి పాల్పడి సీఐడీ చేతులో అడ్డంగా దొరికిపోయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కఠిన శిక్ష తప్పక పడాలని ఎంపీపీ బాక ఈశ్వరి అన్నారు.

అనంతగిరి: చట్టం దృష్టిలో సామాన్యుడైనా చంద్రబాబు అయినా ఒక్కటేనని ఎంపీప శెట్టి నీలవేణి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట నిరుద్యోగులను మోసం చేసి, ప్రాజెక్టు పేరుతో రూ.371 కోట్లను స్కామ్ చేసినట్టు విచారణ తేలడంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ చేశారన్నారు. తప్పు చేస్తే చట్టం ముందు నిలబడాల్సిందేనన్నారు.

జి.మాడుగుల:స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు తగిన సాక్షాధారాలు ఉండడంతోనే అరెస్టు చేశారని పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. ప్రజల సొమ్మును అవినీతికి పాల్పడి తప్పు చేసిన వారిని చట్టప్రకారం అరెస్టు చేయడం న్యాయమేనన్నారు.

చింతూరు: అధికారంలో ఉంటూ అవినీతికి పాల్పడితే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఎంపీపీ సవలం అమల చెప్పారు. చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు రుజువుకావడంతో అరెస్టు చేయడం సమంజసమేన్నారు.

గంగవరం: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కోట్లాది రూపాయలు స్వాహా చేసినట్టు విచారణలో రుజువు కావడంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం న్యాయబద్ధమేనని జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం చెప్పారు. చంద్రబాబు అవినీతిని మరింత లోతుగా విచారించిన కఠినంగా శిక్షించాలన్నారు.

రంపచోడవరం: చట్టానికి ఎవరు అతీతులు కారని, దొంగ ఎప్పటికైనా దొరుకుతాడని, ప్రజలు సొమ్మును దారి మళ్లించి ఆస్తులు కూడబెట్టిన చంద్రబాబు విచారణ ఎదుర్కొని తీరాల్సిందేనని ఎంపీపీ బందం శ్రీదేవి చెప్పారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపిన అనంతరమే సీఐడీ అధికారులు చంద్రబాబును అరెస్టు చేశారని స్పష్టం చేశారు.

చింతపల్లిరూరల్: అక్రమాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయి చట్టం నుంచి తప్పించుకోవడం అంత సులభం కాదని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు స్వాహా చేసినట్టు సీఐడీ విచారణలో వెల్లడి కావడంతో అరెస్టు చేయడం హర్షణీయమన్నారు..



దూడ స్మిత్, మారేడుమిల్లి



రామారావు, సర్పంచ్ ,చినమట్టపల్లి

వై.రామవరం: చంద్రబాబును అరెస్టు చేయడం మంచి నిర్ణయమని ఎంపీపీ కడబాల ఆనందరావు చెప్పారు. చంద్రబాబు ఇన్నాళ్లు చేసిన తప్పులను కప్పి పుచ్చుకుని, ఇప్పుడు అవినీతి రుజువు అవడం ఆనందంగా ఉందన్నారు. కోట్లాది రూపాయలు ధనాన్ని కాజేసిన చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదన్నారు.

మారేడుమిల్లి: స్కిల్ డవలప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయాలు కొల్లగొట్టిన చంద్రబాబు అరెస్టు చేయడం చట్టబద్ధమేనని వైఎస్సార్‌సీపీ నాయకుడు దూడ స్మిత్ చెప్పారు. అవినీతికి పాల్పడిన చంద్రబాబు తప్పించుకోలేరన్నారు. సీఐడీ అధికారులు పూర్తి ఆధారాలు సేకరించి చంద్రబాబును అరెస్టు చేయడం హర్షణీయమన్నారు.

వీఆర్ పురం: స్కిల్ డెవలప్‌మెంట్ పేరిటి అవినీతికి పాల్పడినట్లు తగిన ఆధారాలు ఉన్నందునే చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేశారని చినమట్టపల్లి సర్పంచ్ పిట్లా రామారావు అన్నారు. చంద్రబాబు చేసిన మరిన్ని అవినీతి, అక్రమాలను సీఐడీ అధికారులు బయటకు తీసి విచారించాలన్నారు. చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.

దేవస్థానానికి తోడపెద్దు అందజేత

అనకాపల్లిటౌన్ : గవరపాలెం చిన్నరామస్వామి దేవస్థానంలో సూరిశెట్టి వారి కుటుంబ సభ్యులకు అనంతపురం జిల్లా నుంచి తీసుకువచ్చిన తొడపెద్దును శనివారం దేవస్థానం చైర్మన్ వి.వి.రమణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుమాసాల క్రితం దేవస్థానంలో ఉన్న తొడపెద్దు అనారోగ్య కారణంగా మృత్యువాత పడిందన్నారు. పూర్వకాలం నుంచి దేవస్థాన ఆవరణలో తొడపెద్దు ఉండేదని ఆయన చెప్పారు. నిత్యం దేవస్థానం ఆవరణలో తొడపెద్దుకు పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు సత్యనారాయణమూర్తి, మళ్ల సన్యాసినాయుడు, పీలా సోంబాబు, మళ్ల అంజిబాబు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతల విరాళం



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయమందిస్తున్న ఆటో యూనియన్ ప్రతినిధులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో దుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. అందరి ఆర్థిక సహాయంతో ఆలయ నిర్మాణ పనులు. మండల ఆటో యూనియన్ ప్రతినిధులు షణ్ముక, రామకృష్ణల యూనియన్ తరపున రూ.10,116 ఆర్థిక సహాయం ఆలయ నిర్మాణ వర్కింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణం అందరి సహకారంతో 70శాతం పనులు పూర్తి చేసినట్టు ఆలయ నిర్మాణ వర్కింగ్ కమిటీ సభ్యులు చెప్పారు. దాతల విరాళాలతో మరికొన్ని నెలల్లో అమ్మవారి ఆలమ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాద్‌రావుపడాల్, మత్స్యలింగం, నారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో రోడ్డు పనులు



దేగలపుట్టు వద్ద గోతులు పూడ్చుతున్న అంబేడ్కర్ యూత్ సభ్యులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రం నుంచి కర్రిముఖిపుట్టు పంచాయతీకి వెళ్లే మార్గంలో దేగలపుట్టు గ్రామ సమీపంలో గల కల్వర్టుపై అడుగు అడుగునా గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో కర్రిముఖిపుట్టు అంబేడ్కర్ సంఘ సభ్యులు స్పందించారు. వారంతా శ్రమదానం చేసి గోతులను పూడ్చారు. దీంతో వాహనచోదకులు యూత్ సభ్యులను అభినందించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వంతెనపై గోతులను పూర్తిస్థాయిలో పూడ్చి రహదారి బాగు చేయాలని అంబేడ్కర్ యూత్ సభ్యులు రాంప్రసాద్ ,ప్రసాద్, గణేశ్వరరావు, రాధాకృష్ణ, రామేశ్వరరావు, చైతన్యకుమార్, గోపాల్‌కృష్ణ తదితరలు కోరారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

రంపచోడవరం: మండలంలోని తామరపల్లి పంచాయతీ పరిధిలోని తామరపల్లి, ఈతలపాడు అంగన్‌వాడీ సెంటర్‌ల్లో శనివారం సర్పంచ్ మిర్తివాడ ఆనంద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కుంజం వంశీలు పౌష్టికాహార కిట్లు, ప్రీ స్కూల్ పుస్తకాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్ నిర్వహణకు సంబంధించి పుస్తకాలు, ఆట వస్తువులు సమకూర్చినట్టు చెప్పారు. వార్డు సభ్యుడు వెంకన్న, చిట్టి దొర, లక్ష్మి, గృహ సారధి చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో ఎకో క్లబ్



సూరిశెట్టి వారి కుటుంబ సభ్యులకు తొడపెద్దును అందజేస్తున్న వివి.రమణమూర్తి

అగనంపూడి: ప్రతీ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని నేషనల్ గ్రీన్ కోర్ (ఏపీఎన్‌జీసీ) అనకాపల్లి, విశాఖ జిల్లాల కో–ఆర్డినేటర్లు శిష్టు ఖగేశ్వరరావు, బాబూరావు సూచించారు. లంకెలపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎకో ఇండియా న్యూఢిల్లీ సహకారంతో ఏపీ ఎన్‌జీసీ విశాఖలో రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. ఎన్‌జీసీ జిల్లా కో–ఆర్డినేటర్లు, క్లస్టర్ కో–ఆర్డినేటర్లకు నిర్వహించిన వర్క్‌షాపులో పాఠశాలల స్థాయిలో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులను భాగస్వాములను చేయడం తద్వారా పర్యావరణ హితం కోసం పాటుపడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ విద్యార్థి ఎకో ఇండియా కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కప్పల ప్రసాద్, విజయనగరం జిల్లా కో–ఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

జంపెనలో నోట్లతో అమ్మవారికి అలంకరణ



వాసవీమాతకు పూజలు చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌రావు దంపతులు



నోట్ల అలంకరణలో అమ్మవారు

మాడుగుల రూరల్: శ్రావణమాసం సందర్భంగా జంపెనలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ప్రత్యేక కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్టా మోహన్‌రావు ఆధ్వర్యంలో 40 ఏళ్ల దాటిన వారికి పాదపూజ చేశారు. అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రెండు వేల మంది భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించారు. కింతలి–గాదిరాయి వాసవీ క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జునరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌రావు, రీజనల్ చైర్మన్ ఆనపగడ్డ హరిబాబు, జోన్ చైర్మన్ శ్రీనాథు కన్నయ్యశెట్టి, కార్యదర్శి అనపగడ్డ చిన్నయ్య, కోశాధికారి పుట్టా కొండలరావు, శ్రీనాథు సతీశ్, బత్తుల సత్యారావు, పచ్చికూర శ్రీరామూర్తి, పి.నాగరాజు, పైడిరాజు, శ్రీరామూర్తి, రావల బ్రదర్స్, ఆనపగడ్డ సోదరులతోపాటు వాసవీ క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయానికి భక్తుల తాకిడి



సహస్రావధాని లక్ష్మీ నరసింహం దంపతులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

నక్కపల్లి : శ్రావణమాసం శనివారం, బహుళ దశమి కావడంతో ఉపమాక వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి ఎక్కువగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కొండపై కల్కి అవతారంలో వెలసిన మూలవిరాట్‌ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు స్వామివారికి పంచామృతాభిషేకం అర్చనలు, నిత్య కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రముఖ సహస్రావధాని కోట లక్ష్మి వేంకట నరసింహం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ స్వామివారి క్షేత్ర మహత్యాన్ని, విశిష్టతలను వివరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

'మట్టి గణపతినే పూజిద్దాం'

అనకాపల్లిటౌన్: ఈనెల 17వ తేదీన స్థానిక జీవీఎంసీ హైస్కూల్ వద్ద గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో 3500 మట్టిగణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషన్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మట్టి గణపతిని పూజించి, పర్యావర ణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలు, వినాయక కథ పుస్తకాలు అందిస్తామన్నారు.